మురిసిన మువ్వన్నెల జెండా


చంద్రంపాలెం హైస్కూల్లో ప్రోత్సాహకాలు పొందిన విద్యార్థులతో ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు


పీఎం పాలెం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఆవరణలో జాతీయ పతాకానికి సెల్యూట్ చేస్తున్న ఏసీపీ జాన్ మనోహర్


కొండపేట సచివాలయం వద్ద పతాకావిష్కరణలో పీఏసీఎస్ అధ్యక్షుడు రామునాయుడు, తదితరులు


పద్మనాభంలో లబ్ధిదారులకు యాజమాన్య హక్కు పత్రాలు అందిస్తున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు, తదితరులు

వాడవాడలా ఉత్సాహంగా స్వాతంత్య్ర వేడుకలు

తగరపువలస: స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా భీమిలి నియోజకవర్గంలో మంగళవారం జాతీయ జెండా రెపరెపలాడింది. తగరపువలస పీఏసీఎస్, కొండపేట సచివాలయాల వద్ద అధ్యక్షుడు అక్కరమాని రామునాయుడు, కార్యదర్శి ఉమామహేశ్వరరావు, డైరెక్టర్ చేట్ల ఎల్లయ్యరెడ్డి పతాకావిష్కరణ చేశారు. సంతపేట చిల్డ్రన్స్ పార్కు, స్కూల్‌లో వార్డు ఇన్‌చార్జి శిల్లా సరళారాణి, శిల్లా కరుణాకరరెడ్డి పతాకావిష్కరణ చేశారు. పట్టణ ఆరోగ్య కేంద్రంలో స్వాతంత్య్ర సమరయోధుల కుటుంబానికి చెందిన చిప్పాడ వెంకటేష్, చిల్లపేటలో వార్డు అధ్యక్షుడు చిల్ల భాస్కరరెడ్డి, బింగి హరికిరణ్‌రెడ్డి, నమ్మివానిపేట సచివాలయం వద్ద 2వ వార్డు కార్పొరేటర్ గాడు చిన్ని కుమారి లక్ష్మి, సంగివలసలో వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి అక్కరమాని మంగరాజు పతాకాలు ఎగురవేశారు. చిట్టివలస శారద పబ్లిక్ స్కూల్‌లో డైరెక్టర్ అనుపమ జ్యోతిర్మయి, రామన్నపేట సాయిరవీంద్ర పాఠశాల విద్యార్థులు 76 అడుగుల జాతీయ పతాకంతో ర్యాలీ నిర్వహించారు.

- భీమిలి మండలం అమనాంలో ఎంపీపీ దంతులూరి వాసురాజు, సర్పంచ్ ఉమాదేవి, శింగనబంద, లక్ష్మీపురం పంచాయతీల్లో జెడ్పీటీసీ సభ్యుడు గాడు వెంకటప్పడు, వైస్ ఎంపీపీ బోని బంగారునాయుడు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు గాడు శ్రీను, సర్పంచ్‌లు జీవీ నారాయణ, కరుభుక్త జగదీశ్వరరావు, దాకమర్రిలో సర్పంచ్ చెల్లూరి పైడప్పడు, ఎంపీటీసీ సభ్యుడు చెల్లూరి నగేష్‌బాబు, టి.నగరపాలెం, రేఖవానిపాలెం, చిప్పాడ పంచాయతీల్లో సర్పంచ్‌లు పొట్నూరు ఛాయాగౌతమి, సమ్మిడి శ్రీనివాసరావు, వెంపాడ రమావతి పతాకావిష్కరణ చేశారు. భీమిలికి చెందిన మాజీ సైనికులు జాతీయ జెండాలతో ర్యాలీ నిర్వహించారు.

గ్రామ స్వరాజ్య స్థాపనతోనే గాంధీకి నివాళి

ఆనందపురం : గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని స్థాపించిన నాడే ఆయనకు నిజమైన నివాళులర్పించినట్టని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద స్వాతంత్య్ర వేడుకల్లో ఆయన పాల్గొని గాంధీ విగ్రహానికి నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండా ఆవిష్కరించారు. జెడ్పీటీసీ సభ్యుడు కోరాడ వెంకటరావు, ఎంపీడీవో అడపా లవరాజు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు బంక సత్యం, మజ్జి వెంకటరావు, వైస్ ఎంపీపీ బొట్టా ధనలక్ష్మి, సహకార సంఘం అధ్యక్షుడు పాండ్రింకి అప్పారావు, నాయకులు పిన్నింటి వెంకటరమణ, పడాల రాము, బలిరెడ్డి మహేష్, రౌతు వెంకటరావు, కోరాడ రాంబాబు పాల్గొన్నారు. మండలంలోని పంచాయతీల్లో ప్రజాప్రతినిధులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు.

- గిడిజాల ఉన్నత పాఠశాలలో పదో తరగతిలో 500 దాటి మార్కులు సాధించిన నలుగురు విద్యార్థులకు వైస్ ఎంపీపీ పాండ్రింకి శ్రీను ఒక్కొక్కరికీ రూ.5 వేలు చొప్పున నగదు బహుమతులు అందజేశారు. సర్పంచ్ షిణగం అప్పలరాజు, కోరాడ ముసిలినాయుడు పాల్గొన్నారు.
- ఆనందపురం ఉన్నత పాఠశాలలో పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన ఐదుగురు విద్యార్థులకు జై జవాన్ ఫౌండేషన్ ప్రతినిధులు నగదు ప్రోత్సాహకాలు, మెమెంటోలు అందజేశారు. పలువురు ఉపాధ్యాయులను సన్మానించారు. సర్పంచ్ చందక లక్ష్మి, హెచ్‌ఎం శ్రీనివాసరావు, ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ ముడసల శ్రీను, కుప్ప రామలక్ష్మి పాల్గొన్నారు.

భీమునిపట్నం: స్థానిక మండల పరిషత్ కార్యాలయం, క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఎంపీపీ దంతులూరి వాసురాజు, ఎంపీడీవో వెంకటరమణ, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు. జోనల్ కార్యాలయం వద్ద జెడ్సీ బొడ్డేపల్లి రాము, ఆర్డీవో కార్యాలయం వద్ద ఆర్డీవో ఎస్.భాస్కరరెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ వద్ద చైర్మన్ యలమంచిలి సూర్యనారాయణ పతాకావిష్కరణ చేశారు. సెడార్ పాఠశాల విద్యార్థుల జాతీయ నాయకుల వేషధారణ అందరినీ ఆకట్టుకుంది.

కొమ్మాది: రుషికొండలో గల గిరిజన సాంస్కృతిక పరిశోధన శిక్షణ కేంద్రంలో డీఈ చిన్నబాబు జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం స్వాతంత్య్ర సమరయోధుల విగ్రహాలకు నివాళులర్పించారు. సాగర్‌నగర్ అంధుల పాఠశాలలో ప్రిన్సిపాల్ జాతీయ జెండా ఆవిష్కరించారు.

పద్మనాభం: దేశానికి, సమాజానికి సేవ చేయాలని ఎమ్మెల్యే ముతంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద ఆయన జాతీయ పతాకాన్ని మంగళవారం ఆవిష్కరించారు. అనంతరం బుడ్డివలస గ్రామస్తుల ఆస్తులకు సంబంధించి యాజమాన్య హక్కు ధ్రువపత్రాలు పంపిణీ చేశారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో సచివాలయ ఉద్యోగులు, అధికారులతో సమావేశం నిర్వహించారు. తదుపరి అనంతుని పుష్కరిణి వద్ద మొక్కలు నాటారు. ఎంపీపీ కె.రాంబాబు, జెడ్పీటీసీ సభ్యుడు ఎస్.గిరిబాబు, వైస్ ఎంపీపీ ఈర్ల రాజేశ్వరి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కె.లక్ష్మణరావు, ఎంపీడీవో ఎం.విజయ్ కుమార్ పాల్గొన్నారు. తహసీల్దార్ కార్యాలయం, మద్ది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కస్తూర్బా విద్యాలయం వద్ద ఎంపీపీ రాంబాబు జెండా ఎగుర వేశారు. జెడ్పీటీసీ సభ్యుడు సుంకర గిరిబాబు, తహసీల్దార్ శ్రీవల్లీ పాల్గొన్నారు. పోలీస్ స్టేషన్ వద్ద సీఐ సన్యాసినాయుడు జెండా ఎగుర వేశారు.

- పద్మనాభం మండలంలోని కృష్ణాపురం ఆడ కొండలపై 1500 అడుగుల ఎత్తులో కృష్ణాపురం, శేరిఖండం యువకులు జాతీయ జెండాలు ఎగరవేశారు. కొండ అధిరోహించి, జెండాలు ఎగురవేసి తమ దేశభక్తిని చాటుకున్నారు. పల్లా నాగరాజు, ఎస్.అశోక్, ఆర్.నాగేంద్ర పాల్గొన్నారు.

పీఎం పాలెం: బక్కన్నపాలెంలోని పోలీస్ శిక్షణ కేంద్రంలో 16వ బెటాలియన్ కమాండెంట్ గౌతమ్ సాలి జాతీయ పతాకం ఎగురవేశారు. ఈ సందర్భంగా ఉత్తమ సేవలు అందించిన అధికారులు, సిబ్బందికి సేవా పతకాలు, ప్రశంసాపత్రాలు అందజేశారు. పీఎం పాలెం పోలీస్ స్టేషన్‌లో స్థానిక సీఐ వై.రామకృష్ణ, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో ఏసీపీ జాన్ మనోహర్ జాతీయ జెండా ఎగురవేశారు. ట్రాఫిక్ ఎస్‌ఐ మురళీకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు. క్రికెట్ స్టేడియం సమీపంలోని జిల్లా వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఆ శాఖ జిల్లా అధికారి అప్పలస్వామి, శిల్పారామంలో పరిపాలన అధికారి టి.విశ్వనాథరెడ్డి, తులసీనగర్ పార్కులో జీవీఎంసీ ఉద్యానవనాల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జాతీయ పతాకం ఎగురవేశారు. వాకర్స్ సంఘం గౌరవ అధ్యక్షుడు గాదె రోశిరెడ్డి పాల్గొన్నారు.

సవాళ్లను ఎదుర్కొనేలా విద్యా విధానం

మధురవాడ: ప్రపంచ సవాళ్లను ఎదుర్కొనేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యా విధానంలో మార్పులు తీసుకొస్తున్నారని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. ఇందుకోసం వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారని తెలిపారు. చంద్రంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఆయన జాతీయ పతాకం ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందించారు. పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ బుడుమూరి మీనా, కమిటీ సభ్యులు పిళ్లా సూరిబాబు, రాజు, ప్రధానోపాధ్యాయులు రాజబాబు, వార్డు అధ్యక్షులు బొట్ట అప్పలరాజు, పోతిన శ్రీనివాసరావు, పోతిన హనుమంతురావు, గాదే రోశిరెడ్డి, పోతిన ప్రసాద్, సింహాచలం దేవస్థానం ట్రస్ట్‌బోర్డు సభ్యులు ఎమ్.రాజేశ్వరి, బాబ్జి పాల్గొన్నారు.

- బక్కన్నపాలెం సెయింట్ ఆన్స్ స్కూల్లో భారతదేశం మ్యాపు ఆకారంలో విద్యార్థులు కూర్చుని ఆకట్టుకున్నారు. ప్రిన్సిపాల్ సిస్టర్ మాగ్దలీనా, డీఎస్‌వో జూన్ గాలియేట్ పాల్గొన్నారు.
- మారికవలస ఆర్‌జీకే కాలనీలో వైఎస్సార్ సీపీ వార్డు అధ్యక్షుడు పోతిన హనుమంతురావు ఆధ్వర్యంలో బోయి సుజాత, కల్లేపల్లి శంకరరావు, లక్ష్మి, నర్సింగరావు, మస్తాన్, సచిన్, ఏసు తదితరులు 108 అడుగుల జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహించారు.
- మధురవాడ పీహెచ్‌సీ సమీపంలోని వైఎస్సార్ విగ్రహం, మార్కెట్, వాంబే కాలనీలో వైఎస్సార్ సీపీ 7వ వార్డు అధ్యక్షుడు పోతిన శ్రీనివాసరావు జాతీయ పతాకాలు ఎగురవేశారు. పౌర సంక్షేమ సంఘం అధ్యక్షుడు నాగోతి సూర్యప్రకాశరావు, చంద్రంపాలెం బాపూజీ కళామందిరం వద్ద మధురవాడ మాజీ సర్పంచ్ పిళ్లా లక్ష్మణ, జోనల్ కార్యాలయం వద్ద జెడ్సీ కనకమహాలక్ష్మి జాతీయ పతాకాలు ఆవిష్కరించారు.


బక్కన్నపాలెం పోలీస్ శిక్షణ కేంద్రంలో సెల్యూట్ చేస్తున్న కమాండెంట్ గౌతమ్


మారికవలసలో 108 అడుగుల జాతీయజెండా ప్రదర్శిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు


మధురవాడలో జాతీయ జెండా ఎగురవేస్తున్న పోతిన శ్రీనివాసరావు, నాయకులు


భీమిలిలోని క్యాంపు కార్యాలయంలో జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే శ్రీనివాసరావు


మూలకుద్దులో స్వాతంత్య్ర వేడుకల్లో మాజీ సైనికులు, తదితరులు


శింగనబందలో పతాకావిష్కరణలో జెడ్పీటీసీ సభ్యుడు వెంకటప్పడు, తదితరులు


స్వాతంత్య్ర సమరయోధుల విగ్రహాల వద్ద నివాళులర్పిస్తున్న డీఈ చిన్నబాబు, తదితరులు


అంధుల పాఠశాలలో స్వాతంత్య్ర వేడుకల్లో చిన్నారులు, ఉపాధ్యాయులు


తగరపువలస పట్టణ ఆరోగ్య కేంద్రంలో స్వాతంత్య్ర వేడుకల్లో వైద్య సిబ్బంది


విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాన్ని అందజేస్తున్న వైస్ ఎంపీపీ పాండ్రింకి శ్రీను


కృష్ణాపురం ఆడ కొండలపై జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న యువకులు

క్లుప్తంగా

రక్తదాన శిబిరానికి విశేష స్పందన


బక్కన్నపాలెంలో రక్తదాన శిబిరంలో నిర్వాహకులు, నాయకులు

మధురవాడ: జీవీఎంసీ 6వ వార్డు సాయిప్రియ గార్డెన్ రోడ్డు బక్కన్నపాలెంలో శ్రీరామ బుద్ధ వెల్ఫేర్ అసోసియేషన్, మాతృశ్రీ వెల్ఫేర్ అసోసియేషన్ అండ్ బిల్డర్స్ ఆధ్వర్యంలో గాయత్రి విద్యా పరిషత్ సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం, రక్తదాన శిబిరం నిర్వహించారు. సుమారు వంద మందికి పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు అందజేశారు. అనంతరం రక్తదాన శిబిరంలో 90 యూనిట్ల రక్తాన్ని సేకరించారు. మాతృశ్రీ వ్యవస్థాపకులు, వైఎస్సార్‌సీపీ నేత పోతిన శివ మాట్లాడుతూ దేశ నాయకుల త్యాగాన్ని మరువరాదన్నారు. కార్యక్రమంలో పోతిన వెంకటరామారావు, శ్రీరామబుద్ధ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గోపాలరావు, రోళ్ల శ్రీను, ప్రసాదరావు, బైపిల్లి కిరణ్ కుమార్, మల్లేశ్వరరావు, వాండ్రాసి చిట్టిబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

పంట ధ్వంసం చేసిన ఇద్దరిపై కేసు

పద్మనాభం: మండలంలోని అనంతవరంలో నువ్వు పంటలోకి అక్రమంగా ప్రవేశించి ట్రాక్టర్‌తో ధ్వంసం చేసిన ఇద్దరిపై కేసు నమోదు చేసినట్టు సీఐ ఎస్.సన్యాసినాయుడు మంగళవారం తెలిపారు. సీఐ అందించిన వివరాలిలా ఉన్నాయి. అనంతవరం గ్రామం రొంగలి భవానికి చెందిన 60 సెంట్లు విస్తీర్ణం గల భూమిలోని నువ్వు పంటలోకి అదే గ్రామానికి చెందిన చొప్ప అచ్చియ్యమ్మ, కశిరెడ్డి పైడినాయుడు అక్రమంగా ప్రవేశించి ట్రాక్టర్‌తో ధ్వంసం చేశారు. అంతేకాకుండా భవానిని చంపుతామని బెదిరించారు. దీనిపై భవాని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ తెలిపారు.

త్రివర్ణ శోభితంగా రాధాకృష్ణులు


ప్రత్యేక అలంకరణలో రాధాకృష్ణులు

కొమ్మాది: స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని సాగర్‌నగర్ ఇస్కాన్ మందిరంలో రాధాకృష్ణులను జాతీయ జెండా వర్ణాలతో త్రివర్ణశోభితంగా ప్రత్యేకంగా అలంకరించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు.

ఇంటింటికీ మొక్కల పంపిణీ


మొక్కలు పంపిణీ చేస్తున్న రాయిప్పాలెం జీవీఎంసీ హైస్కూల్ విద్యార్థులు

తగరపువలస: స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా రాయిప్పాలెం జీవీఎంసీ హైస్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు గ్రామంలో మంగళవారం మొక్కలు పంపిణీ చేశారు. ఆజాదీ కా అమృత్ మహోత్సవాల్లో భాగంగా ముందుగా మాజీ సైనికుడు శీరపు నరసింగరావును సన్మానించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు జయంతి రాధాకుమారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయురాలి మృతితో చిట్టివలసలో విషాదం


పిరిడి వెంకట సంధ్యా రమణి (ఫైల్)

తగరపువలస: ఆనందపురం మండలం శొంఠ్యాం సమీపంలో జాతీయ రహదారిపై మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో చిట్టివలసకు చెందిన ఉపాధ్యాయురాలు పిరిడి వెంకట సంధ్యారమణి (43) దుర్మరణంతో ఈ ప్రాంతంలో మరోమారు విషాదం నెలకొంది. ఇదే ప్రమాదంలో తగరపువలసకు చెందిన ఇద్దరు ఉపాధ్యాయులు, ఒక చిన్నారికి గాయాలయ్యాయి. ఇటీవల జరిగిన ఉపాధ్యాయుల బదిలీల్లో చిట్టివలసకు చెందిన వెంకట సంధ్యారాణికి అనకాపల్లి జిల్లా కె.కోటపాడు మండలం గొండుపాలెం హైస్కూల్‌కు బదిలీ అయింది. అక్కడ ఈమె ఫిజిక్స్ బోధించేవారు. చిట్టివలస హైస్కూల్‌లో చదువుకున్న ఈమె ఇదే హైస్కూల్‌లో ఉపాధ్యాయురాలిగా కూడా పనిచేశారు. ప్రస్తుతం ఆమె భర్త సీహెచ్ శ్రీనివాసరావు శ్రీకాకుళం జిల్లా పైడి భీమవరంలోని ఫార్మా కంపెనీలో పనిచేస్తుండగా, కుమార్తె సైనిక ఇంటర్మీడియట్ చదువుతోంది. వెంకట సంధ్యారాణి భౌతికకాయానికి భీమిలి ప్రభుత్వ ఆస్పత్రిలో పోస్టుమార్టం పూర్తికాగా బుధవారం చిట్టివలసలో అంత్యక్రియలు నిర్వహించనున్నారు. ఈ నెల 11, 12న చిట్టివలసకు చెందిన ఆర్మీ ఉద్యోగి కొల్లి పూర్ణ రామచంద్రారెడ్డి విద్యుదాఘాతంతో జమ్మూలో, డింగి పైడిరాజు అనుమానాస్పద స్థితిలో భీమిలిలో మృతి చెందిన సంగతి తెలిసిందే. వరుస ఘటనలతో గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది.

ఉత్తమ సేవలకు గుర్తింపు


మంత్రి విడదల రజిని నుంచి అవార్డు అందుకుంటున్న పద్మనాభం తహసీల్దార్ శ్రీవల్లి, తర్లువాడ పంచాయతీ కార్యదర్శి కరుణాకర్ రావు, తాళ్లవలస పీహెచ్‌సీ వైద్యుడు మల్లికార్జునరావు

తగరపువలస: వైద్య రంగంలో అందించిన ఉత్తమ సేవలకు భీమిలి మండలం తాళ్లవలస పీహెచ్‌సీ ప్రధాన వైద్యుడు ఏబీ మల్లికార్జురావు, దాకమర్రి ఏఎన్‌ఎం మాణిక్యమ్మ వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు అందుకున్నారు. మంగళవారం స్వాతంత్య్ర వేడుకల పరేడ్‌లో కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున, నగర పోలీస్ కమిషనర్ త్రివిక్రమ్ వర్మ, జేసీ కె.ఎస్.విశ్వనాథన్ సమక్షంలో ఈ ప్రశంసాపత్రాలు అందుకున్నారు.

ఆనందపురం : ఆనందపురం తహసీల్దార్ లోకవరపు రామారావు, తర్లువాడ సచివాలయం గ్రేడ్ - 1 పంచాయతీ కార్యదర్శి కె.కరుణాకర్‌రావు, డీఆర్‌డీఏ మండల ఏపీఎం జి.నాగభూషణరావు, గిడిజాల సచివాలయం లైన్‌మేన్ షిణగం పాపునాయుడు ఉత్తమ సేవలు అందించినందుకు మంత్రి విడదల రజని, కలెక్టర్ మల్లికార్జున చేతులు మీదుగా అవార్డులు అందుకున్నారు.

పద్మనాభం: స్థానిక తహసీల్దార్ టి.శ్రీవల్లి, రీ సర్వే డీటీ కిశోర్ కుమార్, బాందేవుపురం వీఆర్వో శ్రీనివాసరావు, పొట్నూరు గ్రామ సర్వేయర్ రవి కుమార్, పద్మనాభం గ్రామ సర్వేయర్ సాయి సంతోస్, పద్మనాభం బీసీ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ధనరాజ్ మంత్రి విడదల రజిని చేతుల మీదుగా అవార్డు, ప్రశంసాపత్రాలు అందుకున్నారు.

12 ఏళ్లుగా ఆటో డ్రైవర్ సేవా సంకల్పం


మధురవాడలో జాతీయ జెండాలు, దేశ నాయకుల ఫొటోలతో త్రినాథ్ ఆటో

మధురవాడ: స్వాతంత్య్ర దినోత్సవం, రిపబ్లిక్ డే వంటి జాతీయ పండగలు వచ్చాయంటే అందరికీ పండగే... మరికొందరికి మాత్రం మహా ఆనందం. వారిలో భీమిలి నేరెళ్లవలస కాలనీకి చెందిన డేర్ త్రినాథ్ ఒక్కరు. గత 12 ఏళ్లుగా పంద్రాగస్టు రోజున ఆటోకి జాతీయ జెండాలు, జాతీయ నాయకుల ఫొటోలు పెట్టి, మైక్ హారన్ కట్టి దేశభక్తి గీతాలు వేస్తూ రోజంతా వృద్ధులు, పిల్లలకు ఉచితంగా సేవలు అందిస్తున్నాడు. ఇందులో భాగంగా మధురవాడలో కూడా మంగళవారం సేవలు అందించాడు.

దేశభక్తి గీతాలతో మార్మోగిన శిల్పారామం


వందేమాతరం గీతానికి నృత్యం చేస్తున్న కళాకారులు

పీఎం పాలెం: స్వాతంత్య్ర దినోత్సవాలను పురస్కరించుకుని శిల్పారామంలో మంగళవారం సాయంత్రం ఏర్పాటు చేసిన ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాల్లో దేశభక్తి గీతాలు మార్మోగాయి. ప్రముఖ సంగీత దర్శకుడు ఏఆర్ రెహ్మాన్ ఆలపించిన వందేమాతరం గీతానికి మువ్వన్నెల జెండా చేతబూని కళాకారులు చేసిన నృత్యంతో ప్రేక్షకులు మైమరిచిపోయారు. జగతి సిగలో జాబిలమ్మకు, మా తెలుగు తల్లికి మల్లెపూదండ, రఘుపతి రాఘవ రాజారామ్ గీతాలకు అద్భుతంగా నృత్యం చేసిన కళాకారులు ప్రేక్షకుల మన్ననలు అందుకున్నారు. కళాకారులు గాయత్రి, కుషాల్, రాఘవ, ఈషా, వేదిత, శశి, యశస్విని, హాస్య, స్రవంతి నృత్యం చేయగా కె.మురళీ గోవింద్ నృత్య దర్శకత్వం వహించారు.

'బస్సు యాత్ర జయప్రదం చేయండి'


పోస్టర్ విడుదల చేస్తున్న సీపీఐ నాయకులు

తగరపువలస: దేశాన్ని కాపాడండి అనే నినాదంతో ఈ నెల 17న చేపట్టనున్న బస్సు యాత్రను జయప్రదం చేయాలని కోరుతూ సీపీఐ నాయకులు మంగళవారం గుజ్జు రామునాయుడు భవన్‌లో పోస్టర్ విడుదల చేశారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ కూర్మన్నపాలెం మెయిన్ గేట్ నుంచి ఈ యాత్ర ప్రారంభమవుతుందని తెలిపారు. యాత్రలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ పాల్గొంటారన్నారు. నాయకులు అల్లు బాబూరావు, కొండపు ఈశ్వరరావు, తూతిక సోమరాజు, కానూరి రాంబాబు, మోర అప్పలరాజు, చిల్ల అప్పలసూరి, రాంపైడి, దుంప శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ఆటల పోటీలు


బహుమతులు అందుకున్న విజేతలతో పూడి రమేష్

తగరపువలస: రెండు రోజులపాటు స్థానిక శ్రీబాసర జూనియర్, డిగ్రీ కళాశాల విద్యార్థులకు నిర్వహించిన ఆటల పోటీలు మంగళవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా విజేతలకు విద్యాసంస్థల చైర్మన్ పూడి రమేష్ బహుమతులు అందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాళ్లు సీహెచ్ సురేష్, వీవీడీ రమేష్, డిఫెన్స్ ప్రిన్సిపాల్ మహేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తగరపువలస: భీమిలి, ఆనందపురం మండలాల్లో 6, 7, 8 తరగతుల విద్యార్థులకు మ్యాజిక్ బస్ సంస్థ ప్రతినిధులు మంగళవారం బహుమతులు అందించారు. ఇటీవల ఈ రెండు మండలాల్లోని పాఠశాలల విద్యార్థులకు ఖోఖో పోటీలు నిర్వహించిన సంగతి తెలిసిందే. మ్యాజిక్ బస్ సంస్థ మోనిటరింగ్ అధికారి దూడ రమేష్, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.